క్లుప్తంగా

బాలేపాళ్యంలో టీడీపీకి పలువురు గుడ్‌బై



టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిన బాలేపాళ్యం గ్రామస్తులు

కనగానపల్లి: మండలంలోని బాలేపాళ్యం గ్రామానికి చెందిన పలువురు టీడీపీ నాయకులు టీడీపీకి గుడ్‌బై చెప్పి వైఎస్సార్‌సీపీలో చేరారు. టీడీపీ వార్డు మెంబర్ మమతతో పాటు నాయకులు బోయ రామన్న, కురుబ వీరనారాయణ వారి కుటుంబ సభ్యులు బుధవారం వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. వీరంతా స్థానిక వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు, మండల నాయకులతో కలసి వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు తోపుదుర్తి రాజశేఖర్‌రెడ్డి సమక్షంలో పార్టీ కండువాలు వేయించుకున్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ అమరనాథరెడ్డి, యూత్ కన్వీనర్ అశోక్, సర్పంచ్ దాసిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి చేసిన ప్రకాష్‌రెడ్డికే ఓటు వేద్దాం



ఆత్మకూరులో ఓటు అభ్యర్థిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

ఆత్మకూరు: నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన ప్రకాష్‌రెడ్డికి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపిద్దామని పార్టీ మండల కన్వీనర్ పూజారి లక్ష్మీనరసింహులు కోరారు. బుధవారం ఆత్మకూరుతో పాటు పలు గ్రామాల్లో ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి తరఫున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాజకీయాల్లో పదవుల్లో లేకపోయినా ప్రకాష్‌రెడ్డి ప్రజాసేవ చేశారన్నారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ప్రకాష్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ సుబ్బర హేమలత, కురుబ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ పార్వతమ్మ, వైఎస్సార్‌సీపీ నాయకులు నాగరాజు, వన్నూరప్ప, వెంకటేష్, పెద్దన్న, సందీప్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

మండల వ్యాప్తంగా జోరందుకున్న ప్రచారం



ప్రసన్నాయపేటలో పథకాలను వివరిస్తున్న దృశ్యం

చెన్నేకొత్తపల్లి: మండల వ్యాప్తంగా బుధవారం వైఎస్సార్‌సీపీ ఎన్నికల ప్రచారం జోరందుకుంది. ప్రసన్నాయపేట, ఓబుళంపల్లి, పులేటిపల్లి, చెన్నేకొత్తపల్లి తదితర గ్రామాల్లో స్థానిక నాయకులు ఇంటింటికీ తిరిగి ఓట్లు అభ్యర్థించారు. ప్రసన్నాయపేట, ఓబుళంపల్లి గ్రామాల్లో నిర్వహించిన వైఎస్సార్‌సీపీ ప్రచారంలో ఐటీ వింగ్‌కు చెందిన పలువురు యువకులు స్వచ్ఛందంగా పాల్గొన్నారు. ఈ ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారన్నారు. కుల, మతాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించారన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, హిందూపురం పార్లమెంట్ అభ్యర్థి బోయ శాంతమ్మను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల్లోని సర్పంచులు, ఎంపీటీసీలు ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

యథావిధిగా నీటి సరఫరా

అనంతపురం కార్పొరేషన్: నగర ప్రజలకు యథావిధిగా నీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకున్నట్లు నగరపాలక సంస్థ ఎస్ఈ రామమోహన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం నగరపాలక సంస్థ ఓ ప్రకటన విడుదల చేసింది. ఈనెల 7న రాత్రి ఈదురు గాలులు, వర్షం కారణంగా పీఏబీఆర్ డ్యాం వద్ద కరెంటు పోల్ పడిపోవడంతో కరెంటు సరఫరాకు అంతరాయం ఏర్పడిందన్నారు. ఆ పనులను పూర్తి చేయడం జరిగిందన్నారు. గురువారం నుంచి యథావిధిగా నీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోనున్నట్లు పేర్కొన్నారు.

విస్తృత ప్రచారం



23వ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న నాయకులు

అనంతపురం కార్పొరేషన్: నగరంలో వివిధ డివిజన్లలో కార్పొరేటర్లు, స్థానిక నాయకులు ముమ్మర ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే అభ్యర్థి అనంత వెంకటరామిరెడ్డి, ఎంపీ అభ్యర్థి మాలగుండ్ల శంకర నారాయణకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు, స్థానిక నాయకులు నిజాం, సుబ్బారెడ్డి, హరికృష్ణ, రాజశేఖర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, పోతన్న, ఎం.మల్లికార్జున రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఐదేళ్లూ వివక్ష లేని పాలన

- అర్హతే ప్రామాణికంగా పథకాలు అందించాం
- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి



ఆత్మకూరు: ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి ప్రచారానికి భారీగా తరలివచ్చిన ప్రజలు



రాప్తాడురూరల్: ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డికి గజమాలతో స్వాగతం

రాప్తాడురూరల్: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత ఐదేళ్లూ రాష్ట్రంలో వివక్ష లేని పాలన సాగింది. అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందాయని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి అన్నారు. బుధవారం అనంతపురం రూరల్ మండలం కాటిగాని కాలవ గ్రామంలో ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అనేక సంవత్సరాలుగా నీళ్లు రాని కాటిగాని కాలువ చెరువును మూడేళ్లు నింపామన్నారు. రెండుసార్లు మరువ పారించామని గుర్తు చేశారు. నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకున్నామన్నారు. రూరల్ మండల ప్రజలు ఏళ్ల తరబడి ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యను పరిష్కరిస్తున్నామన్నారు. ప్రతి ఇంటికీ రోజూ 16 గంటల పాటు తుంగభద్ర జలాలు అందించబోతున్నట్లు వెల్లడించారు. పీఏబీఆర్ డ్యాం నుంచి పైపులైను పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. జగనన్న పేరు చెబితే అనేక సంక్షేమ పథకాలు గుర్తుకొస్తాయని, చంద్రబాబు పేరు చెబితే ఒక్క పథకమైనా గుర్తుకు వస్తుందా? అని ప్రశ్నించారు. ఈ ఎన్నికల్లో 175కు 175 ఎమ్మెల్యే, 25కు 25 ఎంపీ సీట్లు వైఎస్సార్‌సీపీ గెలవబోతోందన్నారు. టీడీపీకి ఓట్లు వేసే ఆ పార్టీ కార్యకర్తల్లారా ఇప్పటికైనా ఆలోచన చేయాలన్నారు. మీరు ఓట్లు వేసినా పరిటాల సునీత గెలిచేది లేదు. చంద్రబాబు గెలిచేది లేదన్నారు. మంచి చేస్తున్న జగనన్నను అండగా నిలబడాలని కోరారు. కార్యక్రమంలో ఐడీసీ మాజీ చైర్మన్ నలపరెడ్డి, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేశ్వరరెడ్డి, మండల కన్వీనర్ గోవిందరెడ్డి, సర్పంచ్ శీలక శారద, ఎంపీపీ వరలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యుడు చంద్రకుమార్, సింగిల్ విండో అధ్యక్షుడు జనార్దన్ రెడ్డి, నాయకులు శీలక ఆదినారాయణ రెడ్డి, కృష్ణారెడ్డి, ఉప సర్పంచ్ రామకృష్ణ, కట్టకిందపల్లి వరప్రసాద్ రెడ్డి, కక్కలపల్లి సర్పంచ్ కృష్ణయ్య పాల్గొన్నారు.

అభివృద్ధి జరగాలంటే జగనన్నే రావాలి

ఆత్మకూరు: నన్ను నమ్మి గత ఎన్నికల్లో ఆత్మకూరు మండలం నుంచి అత్యధిక మెజార్టీతో గెలిపించారు. మీ నమ్మకాన్ని నిలబెట్టుకున్నాను. ఇచ్చిన మాట ప్రకారమే హామీలు నెరవేర్చాను. ఆత్మకూరు మండల ప్రజల అభిమానం ఇప్పటికి మరువలేనిని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి అన్నారు. బుధవారం రాత్రి మండలంలోని మదిగుబ్బ, మదిగుబ్బ తండా, సనప, రంగంపేట, తోపుదుర్తి గ్రామాల్లో ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మతో కలసి ఎన్నికల ప్రచారం చేపట్టారు. ప్రకాష్‌రెడ్డికి పూలమాలలు, టపాసులు, డప్పులతో ఘనంగా స్వాగతం పలికారు. మహిళలు హారతులు ఇస్తూ బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ.. ఓటమి భయంతోనే టీడీపీ ప్రజలకు అందాల్సిన పథకాలను ఎన్నికల కమిషన్ ద్వారా నిలిపేసిందన్నారు. ఒక్క జగనన్నను ఓడించడానికి మందలు మందలుగా పార్టీలన్నీ కలిశాయని తెలిపారు. ఎన్ని పార్టీలు కలసినా, ఎంత మంది కలసొచ్చినా గెలిచేది వైఎస్సార్‌సీపీ అని ధీమా వ్యక్తం చేశారు. వైఎస్సార్‌సీపీకి ఓటు వేసి టీడీపీకి రాజకీయ సమాధి కడుదామన్నారు.

ఇచ్చిన ప్రతి మాట నిలబెట్టుకున్నా..

ఆత్మకూరు మండల వ్యాప్తంగా దశాబ్దాల కాలం నుంచి తీవ్ర నీటి సమస్య ఉంది. గతంలో మంత్రి ఉన్నా సునీత కనీసం మంచి నీటి సమస్యకు గురించి కూడా పట్టించుకోలేదు. కాని ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం పీఏబీఆర్ డ్యాం నుంచి ఆత్మకూరు, అనంతపురం మండలాలకు రూ.110 కోట్లతో ప్రత్యేకంగా పైప్‌లైన్‌లు వేయించి శాశ్వత నీటి సమస్యకు పరిష్కారం చూపామన్నారు. పైప్‌లైన్ పనులు పూర్తి కావస్తున్నాయన్నారు. త్వరలో తాగునీరందిస్తామన్నారు. కార్యక్రమంలో మండల వైఎస్సార్‌సీపీ నాయకులు, సర్పంచులు నరసింహా, గౌతమి, ఉజ్జినప్ప, ఓబులేసు, ఎంపీటీసీలు పుష్పావతి, లక్ష్మీదేవి, పోతులయ్య, వైఎస్సార్‌సీపీ నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, వీరాంజనేయులు, చిన్నపరెడ్డి, భాస్కర్‌రెడ్డి, భాస్కర్, బాలపోతన్న, వైస్ ఎంపీపీ విజయ్, వాసుదేవరెడ్డి, గోపాల్‌రెడ్డి, నరసింహారెడ్డి, బాలస్వామి రెడ్డి, నారాయణరెడ్డి, యల్లప్ప, కృష్ణారెడ్డి, రామాంజనేయులు పాల్గొన్నారు.

'అనంత'ను గెలిపించుకుందాం



బ్యాలెట్ నమూనాను చూపిస్తున్న మేయర్ వసీం

అనంతపురం కార్పొరేషన్: కోవిడ్, వరదలాంటి విపత్కర పరిస్థితుల్లో మీ ఇళ్ల వద్దకు వచ్చి మీ బాగోగులపై ఆరా తీసిన వ్యక్తి ఎవరైనా ఉన్నారంటే అది ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాత్రమే. అభివృద్ధి, సంక్షేమం అందించడంతో పాటు ప్రజలు ఆపద సమయంలో ఉన్నప్పుడు అండగా నిలిచారని మేయర్ వసీం అన్నారు. బుధవారం నగరంలోని 43వ డివిజన్‌లోని 5వ రోడ్డులో మేయర్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో అనంతపురం నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమానికి సంబంధించిన పత్రాలను ప్రజలకు అందించారు. గత టీడీపీ ప్రభుత్వంలో అప్పటి పాలకులు ప్రజలను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ప్రతి డివిజన్‌లో రూ.కోటి నుంచి రూ.2 కోట్లకుపైగా అభివృద్ధి పనులు జరిగాయన్నారు. ప్రధానంగా క్లాక్‌టవర్ రైల్వే ఓవర్ బ్రిడ్జ్(ఆర్ఓబీ)ను నిర్దేశిత సమయం కంటే ముందే అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. ఆర్ఓబీతో పాటు నగరంలోని గుత్తి రోడ్డు, రుద్రంపేట, రాజీవ్ కాలనీ, ఆర్టీసీ బస్టాండ్, జేఎన్‌టీయూ, విద్యుత్ నగర్, తదితర రోడ్లను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకున్నారన్నారు.

అందుబాటులోకి స్పెషాలిటీ వైద్యం:

గత టీడీపీ ప్రభుత్వం ప్రజారోగ్యాన్ని గాలికొదిలేసిందన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏర్పాటయ్యాక ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రికి రూ.30 కోట్ల ప్రభుత్వ వాటా విడుదల చేయాల్సి ఉందని సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తక్షణం స్పందించి ప్రభుత్వ వాటాను విడుదల చేయడం జరిగిందన్నారు. ఇవాళ ఏడు స్పెషాలిటీ వైద్య సేవలు ఉమ్మడి జిల్లా ప్రజలకు అందుతున్నాయన్నారు. అదేవిధంగా ప్రభుత్వ సర్వజనాస్పత్రిని బలోపేతం చేశారన్నారు. రానున్న ఎన్నికల్లో మరోసారి ఎమ్మెల్యే అభ్యర్థి అనంతను గెలిపిస్తే మరింత అభివృద్ధి, సంక్షేమం తప్పక జరుగుతుందన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ సాంస్కృతిక విభాగం జోనల్ ఇన్‌చార్జ్ రిలాక్స్ నాగరాజు, కార్పొరేటర్ ఇసాక్, చంద్ర, శ్రీధర్‌రెడ్డి, ధను, శివ, నరసింహులు, రాజు, నంది, యూసుఫ్, సయ్యద్, గణేష్, నరేంద్ర, పద్మావతి, మహేశ్వరి, రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక



శ్రీకృష్ణనగర్‌కు చెందిన వారిని పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి



చిన్నంపల్లి పంచాయతీకి చెందిన వారిని పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

రాప్తాడురూరల్: అనంతపురం రూరల్ మండలం పాపంపేట, చిన్నంపల్లి పంచాయతీల్లో పలువురు నాయకులు టీడీపీని వీడారు. పాపంపేట శ్రీకృష్ణ నగర్‌కు చెందిన టీడీపీ నాయకులు వివేకానంద, తిరుపాలమ్మ, సువర్ణ, కమలాబాయి, ప్రకాష్‌రెడ్డి, అనూష, సంధ్య, భాస్కర్, బి.ప్రశాంతి, పవన్‌కుమార్, చాంద్ బాషా, ఓబిరెడ్డికి ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అలాగే చిన్నంపల్లి పంచాయతీకి చెందిన టీడీపీ నాయకులు చంద్రశేఖర్ నాయక్, వడ్డే హనుమన్న, వడ్డే వెంకటరాముడు, వడ్డే ఉలిగన్న, వడ్డే రామకృష్ణ, వడ్డే రాజు, వడ్డే హనుమంతు, వడ్డే నాగేంద్ర, వడ్డే సాయికుమార్, బాబునాయక్, లోకేష్‌నాయక్, షబ్బీర్, తిప్పేస్వామి నాయక్, వడ్డే సతీష్‌కు ఎమ్మెల్యే వైఎస్సార్‌సీపీ కండువాలు వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ.. తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి చొరవతోనే తమ ప్రాంతంలో శాశ్వత తాగునీటి సమస్య పరిష్కారం అవుతోందన్నారు. ఈ ఎన్నికల్లో ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డిని మరోమారు గెలిపించేందుకు కృషి చేస్తామన్నారు.

అభివృద్ధి, సంక్షేమానికి ఓటు వేయాలి



50వ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే అనంత కుటుంబీకులు

అనంతపురం కార్పొరేషన్: ఎన్నికల సమీపిస్తుండడంతో ప్రచారం ఊపందుకుంది. బుధవారం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి కుటుంబీకులు నగరంలో ముమ్మరంగా ప్రచారం చేశారు. ఉదయం నగరంలోని రామచంద్రనగర్, రెవెన్యూ కాలనీలో, సాయంత్రం 50వ డివిజన్‌లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి అనంత వెంకటరామిరెడ్డి, ఎంపీ అభ్యర్థి మాలగుండ్ల శంకర నారాయణను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే కుటుంబీకులు మాట్లాడుతూ.. వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వంలో నగరంలో ఎన్నడూ లేని విధంగా ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ప్రత్యేక చొరవతో రూ.800 కోట్లకుపైగా అభివృద్ధి పనులు జరిగాయన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే కుటుంబీకులు అనంత సువర్ణ, అనంత నవ్యత రెడ్డి, అనంత మేఘన, తదితరులు పాల్గొన్నారు.

మోసం చేయడమే చంద్రబాబు నైజం



చిన్మయనగర్‌లో పథకాల కరపత్రాలు అందజేస్తున్న నాయకులు

రాప్తాడు: అమలు చేయలేని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేయడమే టీడీపీ అధినేత చంద్రబాబు నైజమని వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు వెన్నపూస లోకేశ్వర రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని ప్రసన్నాయపల్లి పంచాయతీలోని చిన్మయనగర్, కళాకారుల కాలనీలో స్థానిక నాయకులతో కలిసి ఇంటింటా ఎన్నికల పచారం నిర్వహించారు. పేదల సంక్షేమమే లక్ష్యంగా జగనన్న పాలన సాగించారని గుర్తు చేశారు. గతంలో చంద్రబాబు రైతు, డ్వాక్రా రుణమాఫీ పేరుతో రైతులు, మహిళలను మోసం చేశారన్నారు. ఇప్పుడు మళ్లీ ఎన్నికల్లో గెలించేందుకు సాధ్యం కాని హామీలు ఇస్తున్నారని వాటిని నమ్మి మోసపోవద్దని వెన్నపూస లోకేశ్వర రెడ్డి ప్రజలకు సూచించారు. నిత్యం ప్రజల మధ్య ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ అభిమానాన్ని చూరగొన్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. మళ్లీ ఒక్క అవకాశం కల్పించే మరింత అభివృద్ధి చేస్తారని తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు వెంకట రెడ్డి, కర్ణ, విష్ణు కంచి రెడ్డి, కృష్ణా రెడ్డి, రమణా రెడ్డి, విజయ్ వర్ధన్ రెడ్డి, బోయ మనోహర్, బోయ నరేష్, భాగ్యమ్మ, రమాదేవి, ఉషా, కరుణ, బోయ శివ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ ప్రభంజనం ఖాయం



మరూరులో వైఎస్సార్‌సీపీని గెలిపించాలని కోరుతున్న తోపుదుర్తి నయనతా రెడ్డి

రాప్తాడు: ఈ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ప్రభంజనం ఖాయమని పార్టీ సీనియర్ మహిళ నాయకురాలు తోపుదుర్తి నయనతా రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని మరూరులో ఎంపీపీ చిట్రెడ్డి జయలక్ష్మి, రాప్తాడు నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు గువ్వల అంజనా దేవితో కలిసి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ప్రతిపక్షాలను తరిమి కొడదామని పిలుపునిచ్చారు. గత ఐదేళ్లలో జగనన్న అందించిన సంక్షేమ పథకాలు ప్రతి పేదవాడి దరికి చేరాయన్నారు. అందుకే రాష్ట్ర ప్రజలంతా మరోసారి జగనన్నకే పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు. చంద్రబాబు మేనిఫెస్టోలో పెట్టిన హామీలు ఏ ఒక్కటైనా నెరవేర్చేలా ఉన్నాయా అని ప్రశ్నించారు. ఆ మేనిఫెస్టోని అమలు చేయడం సాధ్యం కాదన్న విషయాన్ని బీజేపీ నాయకులే తేల్చి చెప్పారన్నారు. కార్యక్రమంలో ఎన్నికల విభాగం మండల ఇన్‌చార్జి సత్యనారాయణ రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు చెన్నారెడ్డి, వెంకటేష్, పరుశురామ్, హరికృష్ణ, శ్రీ కృష్ణ, బుడగ నాగరాజు, అంజన రెడ్డి, రమణ, ఆదినారాయణ, తడితి సురేష్, పసుపుల నారాయణ స్వామి, ఓసురు, లక్ష్మీ ప్రసాద్, రాఘవ తదితరులు పాల్గొన్నారు.

బడుగుల ఆశాజ్యోతి సీఎం వైఎస్ జగన్



వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

రామగిరి: బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అని మండల కన్వీనర్ కద్రా హనుమంతరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ వెంకటరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని పేరూరులో వైఎస్సార్‌సీపీ నాయకులు, దివ్యాంగులైన గుడుసాల ఈశ్వరయ్య, బొమ్మయ్యగారి శ్రీనివాసులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటుహక్కును వినియోగించుకున్నారు. అనంతరం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కేక్ కట్ చేసి కార్యకర్తలకు అందించారు. కార్యక్రమంలో నాయకులు దాసరి మోహన్, గొని వెంకటరెడ్డి, బేగుల రాజు, ప్రసాద్, వెంకటేశులు తదితరులు పాల్గొన్నారు.

తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డిదే గెలుపు



మామిళ్లపల్లిలో ప్రకాష్‌రెడ్డి తరఫున ఎన్నికల ప్రచారం చేస్తున్న నాయకులు

కనగానపల్లి: వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి మళ్లీ గెలుపొందటం ఖాయమని ఆ పార్టీ నాయకులు ధీమా వ్యక్తం చేశారు. మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి తరఫున పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. మామిళ్లపల్లి గ్రామంలో పార్టీ మండల కన్వీనర్ అమరనాథరెడ్డి ఆధ్వర్యంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు ఇంటింటికీ తిరుగుతూ ఓట్లు అభ్యర్థించారు. ఓటర్లకు బ్యాలెట్ నమూనా చూపిస్తూ వైఎస్సార్‌సీపీ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కనగానపల్లి, బాలేపాళ్యం, కోనాపురం గ్రామాల్లో కూడా స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు ప్రచారం చేశారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి రాప్తాడు ఎమ్మెల్యేగా ప్రకాష్‌రెడ్డిని, హిందూపురం ఎంపీగా బోయ శాంతమ్మను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు భాస్కర్, వైఎస్సార్‌సీపీ యూత్ కన్వీనర్ అంకె అశోక్, మామిళ్లపల్లి సర్పంచ్ ఓబిరెడ్డి, ఉప సర్పంచ్ మల్లికార్జున, స్థానిక నాయకులు తిరుపాలు, సూర్యనారాయణరెడ్డి, భాస్కర్ రెడ్డి, సోమశేఖర్, వేణుగోపాల్‌రెడ్డి, కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అశ్వవాహనంపై శ్రీవారు దర్శనం



అశ్వవాహనంపై శ్రీదేవి, భూదేవి సమేతంగా శ్రీనివాసుడు

బొమ్మనహాళ్: మండల కేంద్రంలో వేంకటరమణ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీవారు బుధవారం అశ్వవాహనంపై భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆలయ పరిసరాలు గోవిందనామస్మరంతో మార్మోగింది. శ్రీనివాసుడికి వేదమంత్రోచ్చారణ మధ్య ప్రత్యేక పూజలు మహామంగళహారతి, తదితర పూజలు చేశారు. అనంతరం శ్రీనివాసుడిని అశ్వవాహనంపై కొలువుదీర్చి ఆలయం నుంచి ప్రధాన రహదారిపై ఊరేగించారు.

గ్రామాల్లో ప్రచార హోరు



ఏడుగురాకులపల్లిలో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్న నాయకులు

రామగిరి: మండలంలోని పేరూరు, పెద్దకొండాపురం, ఎంసి.పల్లి, నసనకోట, మాదాపురం, రామగిరి, పోలే పల్లి, కుంటిమద్ది, గంతిమర్రి పంచాయతీల్లోని గ్రామాల్లో బుధవారం నాయకులు ఇంటింటా తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి తోపుదుర్తి ప్రకాష్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలుపించుకుందామని ఎంపీపీ మీనుగ నాగరాజు, జెడ్పీటీసీ నాగార్జున, మండల కన్వీనర్ కద్రా హనుమంతరెడ్డి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సర్పంచులు రాజేష్, నరేంద్ర, సిద్దన్న, రామ్మూర్తి, చెన్నకేశవరెడ్డి, ఓబిరెడ్డి, నాయకులు నరసింహారెడ్డి, వెంకటరెడ్డి, జనార్దన్, దాసరి మోహన్, రామాంజనేయులు, ఆదిరెడ్డి, జయచంద్రారెడ్డి, రామకృష్ణారెడ్డి, రాజశేఖర్ రెడ్డి, మారుతీరెడ్డి, నర్సిరెడ్డి, మల్లికార్జున, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

శాస్త్రోక్తంగా మండల పూజ

అనంతపురం కల్చరల్: నగరంలోని శారదా శృంగేరీ శంకరమఠంలో బుధవారం రాత్రి మండల పూజలు శాస్త్రోక్తంగా సాగాయి. శృంగేరీ పీఠాధిపతులు విధుశేఖర భారతీ స్వామి చేతుల మీదుగా ప్రతిష్ఠాపన జరిగిన శారదా మాత, జగద్గురు ఆది శంకరుల విగ్రహాలకు ప్రత్యేక పంచామృతాభిషేకాలు, అర్చనలు, అలంకార సేవలు జరిగాయి. వేదపండితులు సందీప్‌శర్మ, మార్తాండ మోహన శర్మ నేతృత్వంలో మండల అనుసంధాన పూజలు, హోమాలు చేపట్టారు. జగద్గురు సంకీర్తనామృతం, తీర్థప్రసాద వితరణ జరిగాయి. మేనేజర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ.. మూడు రోజుల పాటూ ప్రతినిత్యం మఠంలో వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరుగుతాయన్నారు.

నేత్రదానం



జయకృష్ణ నాయక్ నేత్రాలను దానం చేస్తున్న తల్లిదండ్రులు

అనంతపురం: బెళుగుప్ప మండలం యలగలవంక తండాకు చెందిన ఎస్.జయకృష్ణ నాయక్ (22) జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకున్నాడు. వివరాలు.. నగరంలోని నాలుగో రోడ్డులో నివాసం ఉంటున్న ఎస్. జయకృష్ణ నాయక్ బజాజ్ ఫైనాన్స్‌లో టెలీకాలర్‌గా పనిచేస్తున్నారు. జీతం తక్కువ రావడంతో కుటుంబ పోషణకు సరిపోవడం లేదని తరచూ స్నేహితులతో చెప్పుకుని బాధపడేవారు. ఈ క్రమంలో మానసిక రుగ్మత అధికం కావడంతో జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకున్నాడు. త్రీటౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇదిలా ఉండగా ఎస్. జయకృష్ణ నాయక్ నేత్రాలను దానం చేసి తల్లిదండ్రులు దాతృత్వాన్ని చాటుకున్నారు. తమ బిడ్డ చనిపోయినా మరొకరికి వెలుగులు నింపాలన్న తల్లిదండ్రుల ప్రయత్నంపై సర్వత్రా ప్రశంసలు వెల్లువెత్తాయి.

కర్ణాటక మద్యం పట్టివేత



పట్టుబడిన మద్యంతో సెబ్ పోలీసులు

కళ్యాణదుర్గం రూరల్: కర్ణాటక నుంచి బొలెరో వాహనంలో అనంతపురానికి తరలిస్తున్న కర్ణాటక మద్యం బెలుగుప్ప మండలం గుండ్లపల్లి సమీపంలో సెబ్ పోలీసులు బుధవారం పట్టుకున్నారు.నారాయణరెడ్డి అనే వ్యక్తి నుంచి 54 బాక్సుల కర్ణాటక మద్యం స్వాధీనం చేసుకున్నట్లు సెబ్ సీఐ వెంకట్ తెలిపారు. స్పెషల్ టీమ్ సీఐ రఘుప్రసాద్, ఎస్ఐ వీరస్వామి, లక్ష్మి, సెబ్ సిబ్బంది పాల్గొన్నారు.